క్లుప్తంగా

12న కౌలు హక్కు వేలం

అనంతగిరి: వికారాబాద్ సమీపంలోని అనంతగిరిగుట్ట ఆలయానికి చెందిన పలు భూములను మూడేళ్లకుగాను సాగు కౌలు హక్కు పొందేందుకు బహిరంగ వేలం వేస్తున్నట్లు ఆలయ ఈఓ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈ డబ్బు తిరిగి ఇవ్వబడదన్నారు. వేలం ఉదయం 11గంటలకు ఆలయ ఆవరణలో ఉంటుందన్నారు.

ఆడపిల్లల పెళ్లికి సాయం

కుల్కచర్ల: గ్రామ పరిధిలోని ఆడపడచుల వివాహాలకు తమ సాయం నిర్విరామంగా కొనసాగుతోందని అల్లాపూర్ సర్పంచ్ శివిబాయిబాలునాయక్ అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన బుజ్జిబాయి, పురందాస్ దంపతుల కుమార్తె లక్ష్మీబాయి వివాహానికి సర్పంచ్ శివిబాయి సుమారు రూ.10వేల విలువైన వంట సామగ్రిని కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో సోమ్లా, చంద్రునాయక్, అశోక్, కమల్‌దాస్, తుల్జ్యా, రవి, పాండు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.25 వేల విరాళం

తాండూరు రూరల్: మండల పరిధిలోని మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు కరన్‌కోట్ గ్రామానికి చెందిన అబ్దుల్ గఫర్ రూ.25 వేలు విరాళం అందజేశారు. సోమవారం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం నాగప్పకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి చేయూతను అందించిన అబ్దుల్ గఫర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ అల్లావుద్దీన్, వైస్ చైర్మన్ నసీమాబేగం ఉన్నారు.

దీక్షలకు అనుమతి తప్పనిసరి

పెద్దేముల్: పోలీసుల అనుమతి లేకుండా దీక్షలు చేస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ అన్వేశ్‌రెడ్డి హెచ్చరించారు. తట్టెపల్లి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేపడుతున్న దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేశారు. ఈ ఘటన జరిగి 24గంటలు గడువక ముందే మంగళవారం ఉదయం మళ్లీ టెంట్ వేసి దీక్షకు సిద్ధమవుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ అన్వేశ్‌రెడ్డి, ఏఎస్‌ఐ నారాయణ తమ సిబ్బందితో దీక్ష కేంద్రానికి చేరుకుని టెంటు తొలగించారు. ప్రభుత్వ అనుమతితో దీక్షను చేపట్టాలని మండల సాధన కమిటీ సభ్యులు శంకర్, గోపాల్, పీఏసీఎస్‌మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్‌లకు సూచించారు. తట్టెపల్లి చౌరస్తాలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

సమ్మర్ క్యాంపులను వినియోగించుకోవాలి



సమ్మర్ క్యాంపును ప్రారంభిస్తున్న మురళీకృష్ణ తదితరులు

దోమ: విద్యార్థులు సమ్మర్ క్యాంపులను వినియోగించుకోవాలని ప్రథం సంస్థ కో ఆర్డినేటర్ మురళీకృష్ణ కోరారు. మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ప్రథం సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపును కలసి ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్యాంపులను వినియోగించుకోని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చాపల వెంకటమ్మ, ఉపసర్పంచ్ జంగయ్య, పాఠశాల చైర్మన్ అనురాధ, గ్రామస్తులు వెంకటయ్య, మైపాల్, హన్మంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి

ఎస్‌ఐ గిరి

కుల్కచర్ల: బైక్‌పై ప్రయాణించే వారు తప్పక హెల్మెట్ ధరించాలని ఎస్‌ఐ గిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రయాణికులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ సత్యశీలారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

యాలాల: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్‌ఐ అరవింద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై ఆయన అవగాహన కల్పించారు.

పరామర్శ

ధారూరు: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్లోళ్ల రాములును టీపీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం ప్రసాద్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. కాలికి శస్త్ర చికిత్స చేయించికుని వికారాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఉన్న రాములును కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

పార్టీ మండల అధ్యక్షుడు పరుశురాంరెడ్డి

పరిగి: కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలుస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరుశురాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నజీరాబాద్ తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త గోవింద్‌నాయక్ మృతి చెందడంతో మృతుడికి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు



నదియా నిస్రా, ఎంపీసీ 464/470



ఆర్.సరిత, ఎంపీసీ 463/470



అక్షయ, ఎంపీసీ 435/470



ప్రీతి, ఎంపీసీ 453/470



సబా తహసీన్ బైపీసీ 973/1000



నవ్య, ఎంపీసీ 972/1000



నవనీత, ఎంపీసీ 972/1000



అశ్విని, కంప్యూటర్ సైన్స్ 940/1000



ధరణి, ఎంపీసీ 925/1000



లీనాకుమారి, బైపీసీ 396/440



సోన్నాయిల లక్ష్మి, బైపీసీ 960/1000



రేఖ, సీఈసీ 413/500



ఐశ్వర్య సీఈసీ 891/1000



రాకేష్, బైపీసీ 964/1000



జయంతి, ఎంపీసీ 945/1000



ప్రమీల, ఎంపీహెచ్‌డబ్ల్యు 943/1000



సాయి మౌనిక, ఎంపీసీ 988/1000



వర్ల అశ్విత, బైపీసీ 436/440



అక్షయ, ఎంపీసీ 464/470



పటేల్ స్వప్న, బైపీసీ 988/1000



సమాధాన, బైపీసీ 432/440



సంపంగి చందు, బైపీసీ 977/1000

తాండూరు టౌన్: ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాల్లోని పలు కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. తాండూరు గురుకుల(బాలికల) కళాశాల విద్యార్థిని నదియా నిస్రా ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు 464 సాధించి తాండూరు టాపర్‌గా నిలిచింది. సస్రీన్ బేగం 458, ఆయేషా సిద్దికా 436, బైపీసీలో సబానోహిన్ 440కి గాను 413 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో హర్షాబేగం 967, ఫరియా 954, బైపీసీలో సబా తహసీన్ 973, అర్షియా మొహమ్మది 959, షఫియా ఫర్వీన్ 956, పి.అనూష 946 మార్కులు సాధించారు.

టీఎస్ గురుకుల కళాశాల విద్యార్థినులు ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను ఆర్.సరిత 463 మార్కులు, కె.మాధవి 459, బి.అనూష 454, కె.గీత 451, వెన్నెల 449 మార్కులు సాధించారు. 96 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో 440 మార్కులకు గాను వి.అక్షయ 435 మార్కులతో తాండూరు టాపర్‌గా నిలిచింది. అలాగే ఎం.వైష్ణవి 433, భీమేశ్వరి 431, వి.మహేశ్వరి 429, ఎస్.అఖిల 427 మార్కులు సాధించారు. ఓవరాల్‌గా 95శాతం పాసయ్యారు. అలాగే సెకండియర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను కె.పూజిత 976, డి.మౌనిక 972 మార్కులు, బైపీసీలో ఎం.నవ్య 972, వి.నవనీత 972, ఎ.మైత్రి 971 మార్కులు సాధించారు.

తాండూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో డి.ప్రీతి 453, ఎం.సంధ్య 406, ఎంపీసీ సెకండియర్‌లో జి.స్రవంతి 971, ఎం.హర్షిత 963, బైపీసీలో ఎం.త్రిష 967, కె.నందిని 962 మార్కులు సాధించారు.

తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ ఎంపీసీలో నబియా బేగం 456, మంగినీబాయి 417, సెకండియర్ ఎంపీసీలో ధరణి 925, బైపీసీలో సి.అనిత 913, సీఈసీలో పుష్పలత 892 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో సెకండియర్ కంప్యూటర్ సైన్స్‌లో అశ్విని 940, ఎ అండ్ టిలో నరేందర్ 908, ఎంఎల్‌టిలో లావణ్య 924, ఎంపీహెచ్‌డబ్ల్యూలో సోఫియా 926 మార్కులు సాధించారు. ఫస్టియర్ కంప్యూటర్ సైన్స్‌లో షోయిబా 462, ఎ అండ్ టిలో మహవీన్ 482, సిటిలో షోయెబ్ 457 మార్కులు సాధించారు.



శ్రీకాంత్, హెచ్ఈసీ 932



బాల్‌రాజ్, ఎంపీసీ 939



శివశంకర్, ఎంఈసీ 962/1000



మహేందర్, బైపీసీ 960/1000



సిరి, ఎంపీసీ 960/1000



పల్లవి, బైపీసీ 952/1000



మనోజ్‌గౌడ్, సీఈసీ 952/1000



పూజిత, బైపీసీ 947/1000

మోమిన్‌పేట ప్రభుత్వ కళాశాలలో..

మోమిన్‌పేట: ఇంటర్ ఫలితాల్లో బాలకలదే పై చేయి. లీనా కుమారి బైపీసీ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 396మార్కులు సాధించారు. సోన్నాయిల లక్ష్మి బైపీసీ రెండవ సంవత్సరంలో 1000మార్కులకు గాను 960మార్కులు సాధించారు. సీఈసీ మొదటి సంవత్సరంలో రేఖ 500 మార్కులకు గాను 413మార్కులు, ఐశ్వర్య సీఈసీ రెండవ సంవత్సరంలో 1000మార్కులకు గాను 891మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచారు. బైపీసీ మొదటి సంవత్సరంలో 48 మంది పరీక్షలు రాయగా 35మంది, బైపీసీ రెండవ సంవత్సరంలో 40మంది పరీక్షలు రాయగా 28మంది, సీఈసీ మొదటి సంవత్సరంలో 53 మంది పరీక్షలు రాయగా 20 మంది, రెండవ సంవత్సరం సీఈసీలో 48 మంది పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ చెన్నయ్య అభినందించారు.

తెలంగాణ మాడల్ స్కూల్లో..

తాండూరు రూరల్: మండల పరిధిలోని జినుగుర్తి శివారులోని తెలంగాణ మాడల్ స్కూల్లో మెదటి సంవత్సరంలో 88మంది విద్యార్థులకుగాను 43మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్‌గౌడ్ తెలిపారు. రెండో సంవత్సరంలో57 మంది విద్యార్థులకు 33మంది పాసయ్యారు.

నవాబుపేటలో..

నవాబుపేట: నవాబుపేట ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 65మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25మంది విద్యార్థులు పాసై 38శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 50 మందికి గాను పదిమంది విద్యార్థులే ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలలో రెండో సంవత్సరంలో 125 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 49 మంది విద్యార్థులు పాసయ్యారు. మొదటి సంవత్సరంలో 101 మంది గాను 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

పెద్దేముల్‌లో తగ్గిన ఫలితాలు

పెద్దేముల్: పెద్దేముల్ మండలంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలు ఘననీయంగా తగ్గాయి. మంగళవారం ఉదయం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లలో బైపీసీ ద్వితీయ సంవత్సరంలో తెలుగు మీడియం చందన (గాజీపూర్) 911 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఇంటర్మీడియట్ మెదటి సంవత్సరంలో మెత్తం 98 మంది పరీక్షలు రాయగా అందులో 30 మంది ఉత్తీర్ణత సాధించారు. 30.61శాతం రిజల్ట్ వచ్చింది. ద్వితీయ సంవత్సరంలో మెత్తం 75 మంది పరీక్షలు రాయగా అందుల్లో 37 మంది ఉత్తీర్ణులయ్యారు.49.3శాతం రిజల్ట్ వచ్చిందని కళాశాల అధ్యాపకులు తెలియచేశారు.

ప్రతిభ చాటిన 'మాడల్' విద్యార్థులు

పూడూరు: ఇంటర్ ఫలితాల్లో మండల పరిధిలోని ఎన్కేపల్లి మాడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఎంపీసీ మొదటి సంవత్సరానికి చెందిన అరుంధతి 466, మణికాంత్ 456, ద్వితీయ సంవత్సరంలో కె.రమ్యశ్రీ 974, సైఫొద్దీన్ 960, కె.చందన 943, బైపీసీ మొదటి సంవత్సరంలో మహమ్మద్ ఓవైజ్ 415 , ద్వితీయ సంవత్సురంలో సిబిల్ రాణి 966 , కె.అర్చన 962 , స్వాతి 931, సీఈసీ ద్వితీయంలో మాధవి 944 , సాత్విక 982 మార్కులు సాధించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా

వికారాబాద్ అర్బన్: ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేశ్వర్ స్వామి తెలిపారు.

కొడంగల్ పరిధిలో

కొడంగల్ రూరల్: మంగళవారం వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో గురుకుల పాఠశాలకు చెందిన పల్లవి బైపీసీలో 952 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. రెండవ స్థానంలో 951మార్కులతో కె.సౌజన్య ఉత్తమ మార్కులు సాధించారు. మూడో స్థానంలో సలీహాబేగం హెచ్ఈసీలో 908 మార్కులు సాధించారు. కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 158మంది విద్యార్థులకు 91మంది విద్యార్థులతో 58శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 226మంది విద్యార్థులకుగాను 74మంది విద్యార్థులతో 33శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఆసిఫ్‌పాషా 370మార్కులు, కృష్ణకుమార్ 353మార్కులు, బైపీసీలో భీమమ్మ 378మార్కులు, సిమ్రాన్‌మహి 334మార్కులు, హెచ్ఈసీలో ఎస్.రజిత 388మార్కులు, దనియా తస్‌నీమ్ 451 మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో సెకండ్ ఇయర్‌లో 81శాతం, ఫస్ట్ ఇయర్‌లో 69 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కళాశాల టాపర్‌గా ఎం.సిరి(ఎంపీసీ) 960మార్కులతో, జ్యోతి(ఎంపీసీ) 940మార్కులతో పూజిత(బైపీసీ) 947మార్కులుతో, పూజ(బైపీసీ) 935మార్కులతో, కె.రోజా(బైపీసీ) 913మార్కులు, ఎన్.మంజుల(బైపీసీ) 912మార్కులు, కె.నాగమణి(బైపీసీ) 903 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో ఎం.అనూష 464, ఈ.పల్లవి 426 మార్కులు, కె.అనూష418మార్కులు, బైపీసీలో జె.అరుణాదేవి 396మార్కులు, పి.జోత్న 393 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల కళాశాలలో సీఈసీలో ఎ.మనోజ్‌గౌడ్ 952మార్కులు, ఎస్.ఉదయ్‌కిరణ్ 919 మార్కులు, 30మంది విద్యార్థులకు 25మంది విద్యార్థులు 83శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఎంఈసీలో శివశంకర్ 962మార్కులు, బైపీసీలో కె.మహేందర్ 960మార్కులతో ప్రతిభ చాటగా మొత్తం 28మంది విద్యార్థులకు 27మంది విద్యార్థులు 96 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో జె.శేఖర్ 978మార్కులు సాధించగా మొత్తం 33మంది విద్యార్థులకుగాను 30మంది విద్యార్థులతో 90శాతం ఉత్తీర్ణత సాధించారు.

కొత్తగడి .. మార్కుల జడి

అనంతగిరి: వికారాబాద్‌లోని కొత్తగడి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అమ్మాయిలు ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 39మందికి గాను 35మంది ఉత్తీర్ణులు కాగా, బైపీసీలో 40 మందికి గాను 39 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో శ్రావణి 460, సారిక 454, అనురాధ 454 మార్కులు సాధించారు. బైపీసీలో సమాధాన 432 మార్కులు, వినీల 427, అఫీఫా నాషిన్ 427 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో 36కు గాను 30మంది, బైపీసీలో 40కి 37మంది పాసయ్యారు. విషిష్ట 937, జీవిత 937, రేణుశ్రీ 933, ప్రసన్న 933 సాధించగా, బైపీసీలో చందు 977, స్నేహ 975 మార్కులు సాధించారు.

ప్రతిభ చాటిన ప్రభుత్వ విద్యార్థులు

కుల్కచర్ల: మండలంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. మండల పరిధిలో నాలుగు ప్రభుత్వ కళాశాలలు ఉండగా మాడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 58శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందగా మొదటిసంవత్సరంలో 48శాతం విద్యార్థులు పాసయ్యారు. కేజీబీవీలో రెండవ సంవత్సరంలో 96శాతం, మొదటి సంవత్సరం 95శాతం ఉత్తీర్ణతను సాదించారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రెండవసంవత్సరం 90శాతం, మొదటి సంవత్సరం 80శాతం ఉత్తీర్ణతను సాదించారు. గిరిజన గురుకుల కళాశాల బండవెల్కిచర్లలో రెండవ సంవత్సరం 66, మొదటి సంవత్సరం 46శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఎంపీసీలో గిరిజన గురుకుల కళాశాల విద్యార్థి రాకేష్ బైపీసీలో 964/1000 సాధించారు. బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన దివ్య బైపీసీలో 954/1000 అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులుగా నిలిచారు. ఎంపీసీలో మాడల్ స్కూల్‌కు చెందిన జయంతి అనే విద్యార్థిని 945మార్కులు సాదించింది. అడవివెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రమీల అనే విద్యార్థిని ఎంపీహెచ్‌డబ్ల్యు ద్వితీయ సంవత్సరంలో 943మార్కులు సాదించింది.

సత్తా చాటిన బాలికలు

దోమ: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూర్బా పాఠశా ల విద్యార్థులు సత్తాచాటారు. మొత్తం 68 మంది విద్యార్థులకు గాను 51 మంది విద్యార్థులు 75 శాతంతో పాసయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ మంగమ్మ వారిని అభినందించారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 34 శాతంతో ఉత్తీర్ణత సాధించగా, రెండవ సంవత్సరం విద్యార్థులు 44 శాతంతో ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు.

'ఎస్ఎల్‌బీ' అత్యుత్తమ ప్రతిభ

అనంతగిరి: వికారాబాద్‌లోని సంఘం లక్ష్మీబాయి గురుకుల కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రమణమ్మ విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 38మందికి 34 మంది ఉత్తీర్ణులవ్వగా, బైపీసీలో 37కు గాను 36మంది పాసయ్యారు. ఫస్టియర్ ఎంపీసీలో 42కు 41, బైపీసీలలో 40కు 40మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సాయి మౌనిక 988, సంజన 984 మార్కులు సాధించగా, బైపీసీలో పటేల్ స్వప్న 988, బోయిని సాయి కీర్తి 987 సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎడ్ల అక్షయ 464, యశ్మిత 462, బైపీసీలో వర్ల అశ్విత 436, అశ్విని 434, ఎస్.రాధా 434 మార్కులు సాధించడంతో మిగితా విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

మహనీయుల మార్గం అనుసరణీయం

ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

అనంతగిరి: అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మహనీయుల మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంత్యుత్సవ కమిటీ అధ్యక్షుడు జగదీశ్, నర్సింలు, ఆనంద్, మల్లేశం, వడ్ల నందు, రాంచందర్, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నేతలు

ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

కుల్కచర్ల: మండల పరిధిలోనలి ఇప్పాయిపల్లి గ్రామంలో మంగళవారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గణపతి, నవగ్రహ హోమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ మాట్లాడుతూ.. విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు భక్తులు పెద్ద ఎత్తున హాజరవ్వాలని కోరారు.

నిందితుడిని అరెస్టు చేయాలి

ఠాణా ఎదుట గిరిజనుల నిరసన

బషీరాబాద్: తమ కొడుకు మృతికి కారణమైన నిందుతుడిని వెంటనే అరెస్టు చేయాలని బోజ్యానాయక్ తండాకు చెందిన బాలుడి తల్లిదండ్రులు గ్రామస్తులతో కలిసి పీఎస్ ఎదుట నిరసన చేపట్టారు. మండల పరిధిలోని బోజ్యానాయక్ తండాకు చెందిన యేశ్యానాయక్ కొడుకు పృథ్వీరాజ్(13) ఈ నెల 5న డీజే వ్యాను ఢీకొని మృతి చెందాడు. అయితే నాలుగు రోజులైనా నిందితుడిని అరెస్టు చేయకపోవడంతో సర్పంచ్ శాంతిబాయి సమక్షంలో నిరసనకు దిగారు. పోలీసులు తమ కొడుకు మృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. అయితే ఎస్‌ఐ విద్యాచరణ్‌రెడ్డి వారిని సముదాయించి మాట్లాడారు. డీజే వ్యానుతో ఈ నెల 5న నవల్గా గేటు సమీపంలో పృథ్వీరాజ్‌ను ఢీకొట్టిన బాబు నాయక్‌తండాకు చెందిన రాజుపై అదే రోజు కేసు నమోదు చేశామన్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. త్వరలో నిందుతుడిని అరెస్టు చేస్తామన్నారు.



పీఎస్ ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

ప్రతీ గింజ కొనుగోలు చేస్తాం



పెద్దేముల్: మంబాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



బొంరాస్‌పేట: లగచర్లలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్: రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చేందుకు గన్నీబ్యాగులను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2060 మద్దతు ధర అందజేస్తుందని.. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని చెప్పారు. మండల పరిధిలో 235 మంది రైతులు 3,567 ఎకరాలల్లో వరి సాగుచేశారని ఏఓ నజీరుద్దీన్ తెలిపారు. మండల పరిధిలోని గాజీపూర్, మంబాపూర్, జనగాం, మన్‌సాన్‌పల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ, సర్పంచ్ శ్రావన్‌కుమార్, తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డీటీ శ్రీనివాస్, ఏడీఏ రుద్రమూర్తి, ఏఓ నజీరోద్దిన్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజీరెడ్డి, డీసీఎంఎస్ మేనేజర్ సలాం, ఏఈఓ బాలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది రైతు పాలన: ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట: సీఎం కేసీఆర్‌ది రైతు పాలన అని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుద్యాల మండల కేంద్రంతోపాటు, లగచర్లలో ఆయన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమీబాయి, పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శేరి నారాయణరెడ్డి, నరేశ్ గౌడ్, మధుయాదవ్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత తీసుకుంటాం

దౌల్తాబాద్: ధాన్యం కొనుగోలుకు బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులను నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ శిరీష, ఎంపీటీసీ సభ్యులు శివమ్మ, మంజుల, తహసీల్దార్ కృష్ణయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాశింపూర్‌లో..

బషీరాబాద్: రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వమే కొంటుందని వైస్ ఎంపీపీ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాశింపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వడ్డే శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ అశోక్ గౌతం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామునాయక్, నాయకులు రజాక్, రవీందర్‌సింగ్, శ్రీనివాస్, అనంతయ్య, చందర్, తదితరులు పాల్గొన్నారు.

కాగ్నా జల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో...

యాలాల: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాగ్నా జల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోవిందమ్మ, ఎంపీడీఓ పుష్పలీల, కోఆప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అక్బర్‌బాబా, ఏఎంసీ డైరెక్టర్ ఆశన్న, ఎంపీటీసీ సభ్యుడు రాములు, ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ శివయ్య, నాయకులు బస్వరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, అశోక్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.